## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:158 | volume: 1, Issue:158 | సోమవారం 05 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## ఒలింపిక్స్ 2036 క్రీడల నిర్వహణకు భారత్ సన్నద్ధం: ప్రధాని మోదీ



**వారణాసి:** ఒలింపిక్స్ 2036 క్రీడల నిర్వహణకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. గత పదేళ్లలో భారత్ అనేక అంతర్జాతీయ క్రీడా పోటీలకు విజయవంతంగా వేదికగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. వారణాసిలో నిర్వహిస్తున్న 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.నిగత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కు పైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని ప్రధాని గుర్తు చేశారు. ప్రపంచ స్థాయి ఫుట్‌బాల్, హాకీ, చెస్ వంటి పోటీలకు భారత్ ఆతిథ్యం ఇచ్చిందని తెలిపారు. 2030లో జరిగే కామన్వెల్త్ క్రీడలు కూడా భారత్‌లోనే జరగనున్నాయని వెల్లడించారు. ఈ అనుభవం ఆధారంగా 2036 ఒలింపిక్స్ నిర్వహణకు దేశం పూర్తిగా సిద్ధమవుతోందని స్పష్టం చేశారు.నిభారత్ అభివృద్ధి ప్రయాణాన్ని వాలీబాల్ క్రీడతో పోల్చిన ప్రధాని మోదీ, ఏ విజయం అయినా జట్టు సమన్వయం, పరస్పర విశ్వాసం, సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఎంతో ముఖ్యమని, వాటిని సమర్థంగా నిర్వర్తించినప్పుడే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.నిజనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యి మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా మారుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఆ మూడు దేశాలకు ట్రంప్ హెచ్చరిక..



**వాషింగ్టన్** :వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం అదుపులోకి తీసుకున్న అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వెనెజువెలా తాత్కాలికంగా తమ ఆధీనంలోనే ఉంటుందని ప్రకటించిన ఆయన, లాటిన్ అమెరికాలోని ప్రత్యర్థి దేశాలైన క్యూబా, మెక్సికో, కొలంబియాలకు కూడా తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.నిమాదక ద్రవ్యాల తయారీ, అక్రమ డ్రగ్స్ ముఠాలకు ఈ దేశాలు అడ్డాగా మారాయని ట్రంప్ ఆరోపించారు. అక్కడి నుంచి అమెరికాలోకి పెద్ద ఎత్తున మాదక ద్రవ్యాలు అక్రమంగా తరలుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే కారణంతో వెనెజువెలాపై సైనిక చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఆయా దేశాలు తమ విధానాలను మార్చుకోకపోతే వెనెజువెలా ఎదుర్కొన్న పరిస్థితినే ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.నిమాదక ద్రవ్యాలపై పోరాటంలో భాగంగా ఆయా దేశాల్లోని డ్రగ్స్ తయారీ కేంద్రాలపై దాడులు చేయడానికి కూడా వెనుకాడబోమని ట్రంప్ స్పష్టం చేశారు. ముఖ్యంగా కొలంబియాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కొలంబియాలో మూడు ప్రధాన కొకైన్ తయారీ కేంద్రాలు ఉన్నాయని, అక్కడే తయారైన మాదక ద్రవ్యాలు అమెరికాకు చేరుతున్నాయని ఆరోపించారు. ఈ విషయంలో కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.నిఇదిలా ఉండగా వెనెజువెలా అధ్యక్షుడిని అమెరికా సైన్యం అదుపులోకి తీసుకోవడాన్ని క్యూబా, మెక్సికో, కొలంబియా దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది దురాక్రమణ చర్యగా అభివర్ణించాయి. ట్రంప్ చర్యలతో దక్షిణ అమెరికా మొత్తం భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో తమ సరిహద్దుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు కొలంబియా అధ్యక్షుడు వెల్లడించారు.

## మహారాష్ట్రను యూపీ, బిహార్‌లా మారుస్తున్నారు..



**ముంబై** :మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ప్రభుత్వ విధానాలపై మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ థాక్రే, శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఉద్ధవ్ థాక్రే తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రాన్ని యూపీ, బిహార్‌లా మారుస్తున్నారని రాజ్ థాక్రే ఆరోపించారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ముంబైలో మహారాష్ట్ర నవనిర్మాణ సేన, శివసేన ఉద్ధవ్ వర్గం కలిసి సంయుక్త మేనిఫెస్టో విడుదల చేసిన కార్యక్రమంలో ఇద్దరూ పాల్గొన్నారు.నిఈ సందర్భంగా రాజ్ థాక్రే మాట్లాడుతూ అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, తమను ఎవరూ తొలగించలేరని భావించడం పొరపాటని అన్నారు. మహారాష్ట్ర దేశానికి దారి చూపిన రాష్ట్రం అని గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం దానిని వెనక్కి నెట్టుతోందని విమర్శించారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల వ్యవహారంపై మహాయుతి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ నెల 15న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మహారాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్పొరేషన్లు, వార్డులు పోటీకి సిద్ధమవుతున్నాయని, ప్రజలే తుది తీర్పు చెప్పనున్నారని థాక్రే సోదరులు పేర్కొన్నారు.


## రాష్ట్రానికి రోల్ మోడల్గా

### ఏదులాపురం మున్సిపాలిటీ మంత్రి పొంగులేటి



**ఖమ్మం:** రాష్ట్రానికే ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధిలో రోల్ మోడల్గా తీర్చిదిద్దుతానని, పేదలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఏదులాపురం మున్సిపల్ పరిధిలో గత రెండు సంవత్సరాలలో 56 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేశామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి టెంపుల్ సిటీలో 33 లక్షల 90 వేల రూపాయలతో, చిన్న తండాలో 20 లక్షల 33 వేల రూపాయలతో, సూర్యనగర్ లో 24 లక్షల 87 వేల రూపాయలతో, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో 24 లక్షల 87 వేల రూపాయిలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాల కాలంలో 14 కోట్ల రూపాయలతో వివిధ మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.నినిపెద్దతండాలో నూతనంగా నివాసం ఉంటున్న ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని,సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పేదల గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, గురుకులాల్లో విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశారని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని, సీసీ రోడ్లు, డ్రైయిన్ ప్రతి వార్డులో కల్పించేందుకు చర్యలు చేపడుతూ పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం..నినిఈ సందర్భంగా మంత్రివర్యులు గుర్రాల పాడు తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు నునావత్ భారతి నిర్మించుకున్న ఇంటిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి డబ్బులు జమ అయినది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, ఆర్ అండ్ బీ ఎస్ఈ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఈ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో జి.నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు..



**న్యూఢిల్లీ** :కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అస్సాం రాష్ట్ర అభ్యర్థుల ఎంపిక ప్యానెల్‌కు చైర్‌పర్సన్‌గా ఆమెను నియమించింది. ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించారు.నిత్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్యానెల్‌లను ఏర్పాటు చేసింది. ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలోని అస్సాం ప్యానెల్‌లో సప్తగిరి శంకర్ ఉలక, ఇమ్రాన్ మసూద్, సిరివెల్ల ప్రసాద్ సభ్యులుగా ఉన్నారు.నిఅస్సాంతో పాటు కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు కూడా పార్టీ ప్యానెల్‌లను నియమించింది. కేరళ ప్యానెల్‌కు మధుసూదన్ మిస్త్రీ అధ్యక్షత వహిస్తుండగా, సయ్యద్ నసీర్ హుస్సేన్, నీరజ్ డాంగి, అభిషేక్ దత్ సభ్యులుగా ఉన్నారు.నితమిళనాడు, పుదుచ్చేరి ప్యానెల్‌కు టీఎస్ సింగ్ డియో నేతృత్వం వహిస్తారు. యశోమతి ఠాకూర్, జీసీ చంద్రశేఖర్, అనిల్ కుమార్ యాదవ్ సభ్యులుగా నియమితులయ్యారు. పశ్చిమ బెంగాల్ ప్యానెల్‌కు బీకే హరిప్రసాద్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తుండగా, మహ్మద్ జావేద్, మమతా దేవి, బీపీ సింగ్ సభ్యులుగా ఉన్నారు.నిఈ ప్యానెల్‌లు అభ్యర్థుల ఎంపిక, అంతర్గత సంప్రదింపులు, ఎన్నికల వ్యూహాల రూపకల్పన వంటి కీలక బాధ్యతలను నిర్వహించనున్నాయి.

## ఆరోగ్య భారతీ ప్రత్యేక ఆరోగ్య సదస్సుకు గవర్నర్ హాజరు




**హైదరాబాద్, జనవరి 4 :** హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్స్‌లో నిర్వహించిన ఆరోగ్య భారతీ తెలంగాణ ప్రత్యేక ఆరోగ్య సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతానికి అవసరమైన అంశాలపై గవర్నర్ కీలకంగా మాట్లాడారు.ఈ సందర్భంగా నివారణాత్మక వైద్యం అత్యంత అవసరమని, రోగాలు వచ్చాక చికిత్సకే పరిమితం కాకుండా ముందస్తు జాగ్రత్తలపై దృష్టి పెట్టాలని గవర్నర్ సూచించారు. శారీరక□మానసిక ఆరోగ్యం సమగ్రంగా మెరుగుపడాలంటే సమాజం మొత్తంగా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో వైద్య నిపుణులు, ఆరోగ్య నిపుణులు, విధాన రూపకర్తల సమన్వయం కీలకమని గవర్నర్ అన్నారు. ఆరోగ్య రంగంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లు, వాటికి పరిష్కార మార్గాలపై చర్చ జరగడం ద్వారా స్పష్టమైన దిశ లభిస్తుందని అభిప్రాయపడ్డారు.నిఈ సదస్సును విజయవంతంగా నిర్వహించిన ఆరోగ్య భారతీ తెలంగాణను గవర్నర్ అభినందించారు. వైద్య నిపుణులు, ఆరోగ్య రంగ ప్రతినిధులు ఒకే వేదికపై చేరి చర్చించడాన్ని ఆయన ప్రశంసించారు.

## అమెరికా కనుసన్నల్లో వెనెజువెలా వ్యవహారాలు..



**న్యూఢిల్లీ:** వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా అదుపులోకి తీసుకున్న తర్వాత అక్కడ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్స్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో వెనెజువెలా పరిపాలన వ్యవహారాలు అమెరికా కనుసన్నల్లో కొనసాగనున్నాయని అంతర్జాతీయ పరిశీలకులు చెబుతున్నారు. ఈ మార్పులు భారత్‌కు ముఖ్యంగా ఇంధన రంగంలో గణనీయమైన ప్రయోజనాలను తీసుకొచ్చే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. శాన్‌క్రిస్టోబాల్‌తో పాటు కారబోబో చమురు క్షేత్రంలో కూడా ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్‌కు 11 శాతం వాటా ఉంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు చెరో 3.5 శాతం వాటాలు ఉన్నాయి. ఈ క్షేత్రంలో కూడా మెజారిటీ వాటా వెనెజువెలా ప్రభుత్వ రంగ సంస్థదే. అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగిన నేపథ్యంలో ఆ సంస్థ పునర్వ్యవస్థీకరణకు లేదా మరో అంతర్జాతీయ చమురు సంస్థకు బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.నిమొత్తంగా చూస్తే వెనెజువెలాలో తాజా రాజకీయ మార్పులు భారత్‌కు చమురు సరఫరా, బాకీల వసూలు, ఇంధన భద్రత పరంగా దీర్ఘకాలికంగా లాభాలు తీసుకువచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్...



**నార్సింగి జనవరి 4 (మన వార్త ప్రతినిధి)** శీతాకాలం ప్రారంభమైన సందర్భంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు చలికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు, నినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే సమయంలో బొకేలు, కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే దుప్పట్లు, రగ్గులు, అందించాలని విస్తృత ప్రచారం చేసిన నేపథ్యంలో స్పందించిన జిల్లా అధికారులు, వారి సిబ్బంది ప్రజా ప్రతినిధులునినూతన సంవత్సర సందర్భంగా పెద్ద ఎత్తున దుప్పట్లనుఅందించారు, అట్టి దుప్పట్లను నార్సింగ్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో 65 మంది విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ని ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్ లో చదువుతున్న నివిద్యార్థులు అన్ని సౌకర్యాలతో చదువుకోగలిగే వాతావరణాన్ని ఏర్పరచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. నిఈ కార్యక్రమంలో సంబంధిత హాస్టల్ వార్డెన్ సుజాత, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

## చదువుతోనే సమాజ చైతన్యం సాధ్యం....



**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ....**

**రామాయంపేట జనవరి 4 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండలం డి ధర్మారం బీసీ హాస్టల్ ను ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం సందర్శించారు, హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మౌలిక వసతులు నిత్యవసర వస్తువులు స్టోర్ రూమ్ ను పరిశీలించి ఆయన సంతృప్తి చేశారు, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం హాస్టల్లో 55 మంది విద్యార్థులకు దుప్పట్లను అందజేశారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేస్తూ నిరుపేద విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ కార్పోరేట్ స్థాయి విద్యాబోధన జరుగుతుందని తెలిపారు, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ ఉత్తమ విద్యా బోధన అందిస్తున్నారని తెలిపారు, హాస్టల్ లో మౌలిక వసతుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, చలికాలం సందర్భంగా రగ్గులు, దుప్పట్లు, మాకు ఎంతగానో ఉపయోగపడుతాయని ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్ రాహుల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ తోపాటు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రతిగడప నుంచి సిపిఐ శతాబ్ది ఉత్సావాలకు తరలి రావాలి

**-సిపిఐ నేతలు బెజవాడ రవిబాబు-ఊట్ల కొండలరావు...**

**-బహిరంగసభ ప్రచార గోడప్రతులను విడుదల చేసిన నాయకులు...**




**మధిర, జనవరి 4( మన వార్త ):** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) శతవసంతాల ముగింపు వేడుక ఈ నెల 18న ఖమ్మం వేదికగా జరగనున్న భారీ బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు, సానుభూతి పరులు, వేలాదిగా కదలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు పిలుపునిచ్చారు.మడుపల్లి సిపిఐ కార్యాలయంలో శనివారం శతవసంతాల వేడుకకు సంబందించిన ప్రచార గోడ ప్రతులను ప్రదర్శించి విడుదల చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,వందేళ్ల శత ఉత్సవ సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని,5 లక్షల మందితో ప్రజా ప్రదర్శన,కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు.జాతీయ,అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకత్వం ఈ సభలో పాల్గొంటారని తెలిపారు.బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు ఇప్పటికే జిల్లా సిపిఐ నాయకత్వం ప్రచార జాతను మొదలు పెట్టింది అని తెలిపారు.ఖమ్మంలో జరగనున్న సిపిఐ బహిరంగ సభ చారిత్రకంగా నిలవనుందని,సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, జల్లా బ్రహ్మం, అన్నవరపు సత్యనారాయణ,పున్నవల్లి అప్పారావు,రంగు నాగకృష్ణ,పూర్ణచంద్రరావు, మడుపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



**పెబ్బేరు.జనవరి04( మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలం శాఖా పురం. గ్రామానికి చెందిన భరత్.నిట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయిన భరత్ కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇచ్చి ఒక లక్షఆరు వెయ్యిల అయిదు వందల రూపాయలు కుటుంబంలోని భార్యా(శిరీష) పిల్లలకు మరియు తల్లిదండ్రులకు వారి స్నేహితులు అందజేశారు. నివారి తోటి మిత్రుడు ఇంత చిన్నతనంలో చనిపోవడం బాధాకరంగా ఉందని స్నేహితులు బాధపడుతూ.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి స్నేహితులందరూ కలిసి తమకు తోచినంత సహాయంగాఆర్థికంగా సహాయం అందించారు.నికార్యక్రమంలో జక్కుల రాఘవేందర్ కేశవులు.వెంకటేష్.మహేష్.భాస్కర్ చెన్నరాయుడు. కురుమూర్త. రాము.గణేష్ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన జర్నలిస్టులకు సన్మానం



**పెబ్బేరు.జనవరి 04 (మన వార్త ప్రతినిధి)** గత నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ప్రజాప్రతినిధులైన రిపోర్టర్లను పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.రంగాపూర్ గ్రామానికి చెందిన నందీశ్వర్ ఉప సర్పంచ్ గా అదే గ్రామానికి చెందిన మిద్దె రాములు వార్డు మెంబర్ గాగెలిచారు.అదేవిధంగా కొత్తకోట మండలం పామాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు వార్డు మెంబరుగా గెలిచి ఉప సర్పంచుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ ఆధ్వర్యంలో పెబ్బేరు జర్నలిస్టులు అందరూ కలిసి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ పరుశరాముడు, గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు, అబ్దుల్ హేస్సేన్,సభ్యులు బాలరాజు.రాజేంద్రప్రసాద్,విజయ్, చిరంజీవి, అతీక్ పాషా, మన్నెం, రాంబాబు.సి. రమేష్, బి. రమేష్, విజయ్ కుమార్, బాషా, తరుణ్, మహేష్, నాగరాజు, గోపాలకృష్ణ, రామకృష్ణ, బీసన్న, కుమార్, రవి, ఎల్లస్వామి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం



**-మధిర టౌన్ అధ్యక్షుడు శివరాజ్ సుమంత్...**

**మధిర,జనవరి4( మనవార్త):** బిజెపి మధిర టౌన్ అధ్యక్షుడు శివరాజ్ సుమంత్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహ సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కార్యచరణ సన్నాహక సమావేశము మరియు మధిర మున్సిపాలిటీలో ఉన్నటువంటి వివిధ డివిజన్లో సమస్యల గురించి సమావేశమవడం జరిగింది. నిఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ నాయుడు రాఘవరావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరపున అన్ని వార్డులలో అభ్యర్థులను నిలబెట్టి వారిని గెలిపించుకొని మధిర మున్సిపాలిటీని కైవసం చేసుకుంటామని అని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ ప్రబారి మందడపు సుబ్బారావు , జిల్లా కార్యదర్శుల రామిశెట్టి నాగేశ్వరరావు, కుంచం కృష్ణారావు, జిల్లా నాయకులు, చిలివేరు సాంబశివరావు,పాపట్ల రమేష్, డి.వి. ఎన్ సోమేశ్వరరావు, చిన్ని కృష్ణ, మన్నెపూడి నాగేశ్వరరావు, చిట్యాల శేషు కుమార్,మండల నాయకులు టౌన్ ఉపాధ్యక్షుడు మాదిరాజు సాయిరాం ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు, బత్తినేని శ్రీనివాసరావుదోర్నాల రవీంద్ర, బొడ్డు మాధవ సాయి, బొడ్డు రామకృష్ణ ఎండి గౌసిద్దీన్, కాజా మియా, అజార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా యెన్నం రాజేందర్ రెడ్డి



**నార్సింగి జనవరి 4 (మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నార్సింగి గ్రామ ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి ను మండల కేంద్రం లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం ఉపాధ్యక్షుడిగా పెద్ద తాండా ఉప సర్పంచ్ మాలోత్ మోహన్, ప్రధాన కార్యదర్శి గా వల్లూరు ఉప సర్పంచ్ మీరుదొడ్డి రేఖ, కార్యదర్శులుగా నర్సంపల్లి ఉప సర్పంచ్ బొమ్మగారి ప్రభాకర్ శేరిపల్లి ఉప సర్పంచ్ చెప్యాల విజయ్ కుమార్, కోశాధికారి శంఖాపూర్ ఉప సర్పంచ్ వెంకోళ్ళ మహేష్, సలహాదారులుగా పాల్య నరేష్, గరికెల మనోహర్, గంగబోయిన రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు యెన్నం రాజేందర్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నార్సింగి ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరిని కలుపుకుని మండల అభివృద్ధి లో ముందుకు సాగుతానని అన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, దుబ్బాక శాసనసభ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు ఆశీస్సులతో, సహకారం తో అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు, ప్రజలు ఉప సర్పంచుల నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు .

## బహుళార్థ "సేవకుడు" లంక కొండయ్య




**మధిర,జనవరి 04( మన వార్త)** ఎవరికైనా సేవా చెయ్యాలి అనే తపన ఉన్నప్పుడు...ఆ మనిషి ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆగడు... కారణం కొంతమంది మనుషుల్లో ఒక రకమైన స్ఫూర్తి ప్రేరణ కలిగిస్తుంది.. ఇలాంటి వారికీ ఇలాంటి సమాజహిత కార్యక్రమాలు చేసినప్పుడు ఆ మనుషుల్లో గుడ్ హార్మోన్ రిలీజ్ కావడం ద్వారా వారు హ్యాపీగా వుంటారు అని కొంతమంది శాస్త్రవేత్త లు, సైకాలజస్ట్ లు చెపుతుంటారు.ని సరిగ్గా ఎంతో మంది సేవకుల్లో మన మధిర లంకా కొండ య్య ఒకరు... ఇతను నిజంగా వన్ మ్యాన్ ఆర్మీ అనవచ్చు అదే నండి "అతనే ఓ సైనికుడు.."అంటారు ప్రముఖులు.. కొండ య్య ఇంటి లోకి తొంగి చూస్తే... మనసు చెలించి పోయే... ఎన్నో విషయాలు మనకు బాధ అని పిస్తుంది.ని2015సవత్సరశీలో కొండయ్య హార్ట్ స్టోక్ వచ్చి హృదయానికి మూడు స్టంట్లు అమరచ్చిన విషయం తెలిసిందే... దీనికి తోడుగా కొండ య్య గారాబాల పట్టి లంకా శ్రీజ 28 సంవత్సరాలు నాల్గు గోడలు మధ్య మంచానికే పరిమితం (కూర్చోదు, నిలబడదు, మాట్లాడదు నడువలేదు .. అన్ని మంచంలోనే దీనినే సీరిబ్రాల్ పాల్సీ సిపిఎంర్ అంటారు..నిఇన్ని సమస్యలు వున్నా... అన్ని మనసులో వుంచుకొని చిరునవ్వుతో.. వృత్తి... ప్రవృత్తి కీ న్యాయం చేస్తూ బహుముఖ సేవకుడుగా ఒక కళాకారుడుగా .. తనదైన శైలి లో సంఘసేవ చేయటం.. హర్షించ దగ్గ విషయం..ని భగవంతుడు సృష్టించిన ఏడు రోజులు నిరంతరం సేవకుడుగా... సమాజ రుగ్మత లపై.. అలుపెరుగనిపోరాటం చేస్తూనే వుంటారు. ఏది ఏమైనా కొండయ్య సేవలకు హ్యాట్సాఫ్.. మన అందరం చెప్పాలిసిందే...ని ఆదివారంనాడు అనేక సేవా కార్యక్రమాలు తన ఇంటి వద్ద మధిర అజాద్ రోడ్ లో గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక బట్టలు పంపిణి, మొక్కల పంపిణి, గృహోపకరణాలు పాతవి కడుపేదలకు ఈరోజు పంచిపెట్టినారు. మధిర అంబేడ్కర్ సెంటర్ లో బొమ్మలు అమ్మే రాజస్థాని కుటుంబశీనకు వారికి సరి పడ బట్టలు అందజేసినారు.



## రాబోయే ఎన్నికల్లో కౌన్సిలర్, చైర్మన్ స్థానాలు గెలవాలి..



**-డివిజన్ అధ్యక్షుడు షేక్ జహంగీర్...**

**మధిర, జనవరి4( మన వార్త ):**మధిర పట్టణంలో 18 డివిజన్ లడక్ బజార్ నందు డివిజన్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ డివిజన్ ఐఎన్టియుసి, మహిళా కాంగ్రెస్ కమిటీలు ఇంచార్జ్ లు పారుపల్లి విజయకుమార్, రంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళ కమిటీలు నియమించటం జరిగింది...ని రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకమైనవని ప్రతి డివిజన్ లో కాంగ్రెస్ కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొని కౌన్సిలర్, చైర్మన్, స్థానాలు గెలవాలి అన్నారు నిగ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన విధంగా రాబోయే ఎన్నికల్లో కూడా విజయ పరంపర ఇలాగే కొనసాగాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, పేదలకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇల్లు రైతులకు రుణమాఫీ, ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలు మంజూరు చేస్తుందన్నారు మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని దానికి ప్రజలు మీ వంతు సహకారం అందజేసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు...నిని ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బాహటం వనజ, గుండె మెడ బాలాజీ, బొడ్డు నాగేశ్వరరావు, రాంప్రసాద్ మరియు డివిజన్ కాంగ్రెస్ మహిళలు ఐఎన్టీయూసీ సభ్యులు పాల్గొన్నారు

## రామాయంపేట 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం ఐదుగురికి తీవ్రగాయాలు...



**రామాయంపేట జనవరి 4 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట 44వ జాతీయ రహదారిపై గోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుందినిఅతివేగంగా వచ్చి ఆటోను వెనుక నుండి కారు ఢీకొట్టడంతో నిఆటోలో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు, ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి నిక్షతగాత్రులను 108 అంబులెన్స్ లో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు అంతానిచిన్న శంకరంపేట మండలం మీర్జాపల్లి గ్రామానికి చెందిన బోయిని ప్రవీణ్ కుటుంబం గా గుర్తించారు, రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అందించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం బోయిని ప్రవీణ్, అంజలి లకు తీవ్ర గాయాలు కావడంతో వారిని హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు, ఇందిరా మానస లకు స్వల్ప గాయాలు కావడంతో రామయంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు, ఆటోడ్రైవర్ ముత్యాలు ను చికిత్స కోసం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు, వీరంతా గుండవెల్లి ఎల్లమ్మ దర్శనం వెళ్లి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది.

## బస్వాపురం ప్రాజెక్టులో నీళ్లు నింపాలని సిఎంకు వినతి పత్రం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 4** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురంలో ఉన్న నరసింహ ప్రాజెక్టుకు నీళ్లు నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం రోజు ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి , నకిరేకల్ శాసనసభ్యులు వేముల విరేశం , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ బపురంస్వా ప్రాజెక్టుకు నీళ్లు అందితే లక్షల ఎకరాలకు సాగునీటి అవకాశం ఉందని , ఉమ్మడి నల్లగొండ జిల్లా శాస్య శ్యామలంగా మారే దిశగా భారీ ప్రయోజనం కలుగుతుందని , ప్రజల ఆకాంక్షల సాధనకు ఇది మరొక పెద్ద అడుగని వారు పెరుకొన్నారు.

## మేడారం మహా జాతర ఏర్పాట్లు వేగవంతంగా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి అవుతాయి

**-20వ తేదీకి ముందుగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...**

**తాడ్వాయి జనవరి 4 మనవార్త** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఈ నెల 28 నుండి 31 వరకు జరగనున్న నేపథ్యంలో మేడారంలో



జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం స్వయంగా పరిశీలించారు. మొదటగా జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేస్తున్న స్నాన ఘాట్‌ల పనులను సమీక్షించిన అనంతరం రోడ్ల విస్తరణ, మంచినీటి సదుపాయాలు, పారిశుధ్యం, ట్రాఫిక్ ఏర్పాట్లు సహా పలు మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష చేపట్టారు. తరువాత వనదేవతలను దర్శించుకొని భక్తుల కోసం ప్రభుత్వం చేపడుతున్న ఏర్పాట్ల వివరాలు మీడియాతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మేడారం జాతరకు సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. సమ్మక్క□సారలమ్మకు సంబంధించిన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి అని,నిర్ణీత గడువుల్లోనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నాం అని తెలిపారు. ఈ నెల 20వ తేదీ లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరోజు మేడారం వచ్చి రాత్రి బస చేసి,అభివృద్ధి పనులను స్థలంలోనే పరిశీలించి, మరుసటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించే అవకాశముందని మంత్రి వెల్లడించారు. ఇది జాతర ఏర్పాట్లకు మరింత బలం చేకూర్చుతుందని చెప్పారు. ఈసారి జాతరకు కేవలం తెలంగాణా మాత్రమే కాకుండా పక్క రాష్ట్రాలు, దేశం నలుమూలల నుండి కోట్లాదిమంది భక్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారని తెలిపారు. రోడ్ల విస్తరణ,తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ ఏర్పాట్లు, పారిశుధ్య సిబ్బంది నియామకం,నిట్రాఫిక్ మరియు భద్రతా చర్యలు, వైద్య శిబిరాలు అన్నీ సమగ్రంగా సిద్ధం చేసినట్టు వివరించారు. 200 ఏళ్లపాటు నిలిచేలా భవిష్యత్ తరాలకూ ఉపయోగపడేలా రాతి శిలలతో బలమైన నిర్మాణాలు చేపట్టడం ఈ జాతరకు ప్రత్యేకతగా పేర్కొన్నారు. చాలా తక్కువ సమయంలోనే 200 ఏళ్లపాటు చెక్కుచెదరని విధంగా పనులు పూర్తి చేయడం సవాలు అని, కానీ ప్రభుత్వం దాన్ని సఫలీకృతం చేస్తోంది అని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం విద్యుత్, నీరు, రవాణా, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత తదితర అంశాల్లో ఎటువంటి లోపం ఉండకుండా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని మంత్రులు ఆదేశించారు.

## దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ...**

**వేములవాడ జనవరి 04 (మన వార్త)** వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామంలో కొలువైన శ్రీ దుబ్బ రాజ రాజేశ్వర స్వామి వారి మాఘమాస అమావాస్య జాతర ఈ నెల 17, 18 తేదీల్లో



నిర్వహించనున్న సందర్భంగా జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. నిఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో, ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా జాతర పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. నిఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దుబ్బ రాజన్న జాతర భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని, గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలకు అద్దం పట్టే ఈ జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు. వైస్ చైర్మన్ కనికరపు రాకేష్.. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలి...

**-రోగులకు మెరుగైన వైద్యం అందించాలి...**
**-పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి...**
**-విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవు...**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**రామాయంపేట జనవరి 4( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండలం డి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనికలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు,నిపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా అందాలని , క్రమశిక్షణ ఉల్లంఘించినట్లయితే వేటు తప్పదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.



నిఆదివారం రామాయంపేట మండలం డి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రతిరోజు వచ్చే ఔట్ పేషెంట్ల వివరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. హాజరు మరియు ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. హౌఅనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నిప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు మెరుగుపరచడం మరియు సిబ్బంది జవాబుదారీతనాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వాసుపత్రులను తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు, విధుల యందు బాధ్యతారాహిత్యం తగదనీ కలెక్టరేట్ కార్యాలయం నుండి సీసీటీవీ కెమెరాల ద్వారా నిప్రభుత్వాసుపత్రుల పనితీరు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. రోగులకు నిమెరుగైన వైద్యశాల లక్ష్యంగా నిముందుకు పోతున్నామన్నారు. నిఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ని4,5 వార్డుల పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్....**

**వేములవాడ జనవరి 04 (మన వార్త )** వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్ పేరుకొన్నారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి కాలనీ 4,5 వార్డుల పరిధిలో 45 లక్షలతో సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజీ నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు..నినూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని అనంతరం పలు కుల సంఘభవన నిర్మాణం కోసం మంజూరు పత్రాలను సంఘ సభ్యులకు అందజేశారు..నివారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం,నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఒక కార్యాచరణ రూపొందించి ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నాం అన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రాన్ని సుమారు 1000 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు..వేములవాడ నియోజకవర్గంలో గత సంవత్సరం 800 కోట్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు..చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా వేములవాడ పట్టణ పరిధిలో సుమారు 45 కుల సంఘాలకు నిధుల మంజూరు చేసినట్లు తెలిపారు..నివేములవాడ పట్టణంలో గత 54 సంవత్సరాలుగా ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు..తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణం పనులు,కోరుట్ల బస్ స్టాండ్ నుండి చెక్కపల్లి బస్ స్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయి తెలిపారు..నిగతంలో కేసీఆర్ నా లగ్గం ఇక్కడే అయ్యింది ఎట వంద కోట్లు ఇస్తానని ఇచ్చిన మాటలు తప్పి రాజన్న ఆలయ అభివృద్ధిని పక్కన పెట్టారని అన్నారు.. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో 150 కోట్లతో ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు..నిరాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తే కొందరు భక్తులు వస్తారా అని పెదవి విరిచారని కానీ నేడు లక్షలాది మంది భక్తులు భీమేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తున్నారని తెలిపారు..నిపేద ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం అండగా ఉంటుందని,ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు..అడుగు స్థలం లేని సుమారు 2000 వేల మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని వారికి అడుగు జాగా ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు..నిగతంలో వేములవాడ మున్సిపల్ పీఠంపై పని చేసిన వారు వేములవాడ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టినట్లుగా ఒక్క సారి వేములవాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలన్నారు..నిపట్టణ పరిధిలో ప్రతి వార్డుల్లో ప్రతి వార్డులో 10 లక్షలకు తక్కువ కాకుండా నిధులు మంజూరు చేసి సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాలను చేపట్టడం జరిగిందన్నారు..వేములవాడ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు 4 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు..నివేములవాడ పట్టణంలో దసరా పండుగ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున జమ్మి గద్దె వద్దకు వస్తారని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారుడమహాలక్ష్మి కాలనీలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు..నికృష్ణ జలాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు రాకుండా ఫామ్ హౌస్ లో సేద తీరుతున్నారని ఆరోపించారు..రానున్న రోజుల్లో మన ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు..

## ఓటరు జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...




**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 4** ఓటరు జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలని , ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ల వివరాలు కీలకమని , ఎన్నికల నిర్వహణకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. ఆదివారం భువనగిరి , ఆలేరు , యాదగిరి గుట్ట మున్సిపాలిటీలను అదనపు కలెక్టర్ సందర్శించి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కార్యాలయంకు విచ్చేసి డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును పరిశీలించారు.. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా మార్పులు చేర్పుల కొరకు ఫిర్యాదులు అందితే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రజలకు ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరాలు , ఫిర్యాదులు ఉన్న యెడల అట్టి అర్జీలను స్వీకరించుటకు గాను కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్ ను సందర్శించి వివరములు అడిగి తెలుసుకున్నారు. ఈ విధముగా వచ్చినటువంటి అభ్యంతరములను ఏరోజు కారోజు విచారణ నిర్వహించి పరిష్కరించగలరని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. రాబోయే ఎన్నికలకు కూడా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అన్నింటిని ముందస్తుగా సమకూర్చు కోగలరని దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూచిపూడి ప్రదర్శనలో విద్యార్థిని అద్భుతమైన ప్రదర్శన





**సిద్దిపేట జిల్లా,జనవరి 4, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన వెల్దండి సంజయ్ సుమిత్ర ల కుమార్తె చిన్నారి వెల్దండి దేవాన్షిత కూచిపూడి నాట్యంలో అద్భుతమైన ప్రదర్శన ఇస్తూ తేదీ 04 -01 2026 ఆదివారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్టములోని కాకినాడ, అన్నవరం దేవస్థానములో చిన్నారి వెల్దండి దేవాన్షిత ఇచ్చిన కూచిపూడి నాట్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. చిన్నారి దేవాన్షిత కు ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ అందజేశారు. హుస్నాబాద్ పట్టణములోని స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ప్రస్తుతం 4వ,తరగతిచదువుతుంది. నాట్యం పైన మక్కువతో హుస్నాబాద్ పట్టణములోని గీతమందిర్ లో ప్రతి శనివారము, ఆదివారము పద్మనయన కూచిపూడి నాట్య మండలి వారు ఆచార్య కిరణ్ కుమార్ స్టేషన్ జనగామ వాస్తవ్యులు అద్వర్యం లో శిక్షణ పొంది వివిధ దేవాలయం లో ప్రదర్శనలు ప్రదర్శించారు.

## ఎంపీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



**మంచిర్యాల, జనవరి 04 (మన వార్త ప్రతినిధి):** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణను జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆదివారం తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ రాజలింగు మోతె కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతులు, పేదలు, కార్మికుల సంక్షేమానికి ఎంపీ వంశీకృష్ణ మరింత కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధిలో ఎంపీ పాత్ర అత్యంత కీలకమని, ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా నాయకత్వం కొనసాగించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు మరిన్ని అభివృద్ధి ఫలితాలు అందాలని, ఎంపీ మరింత విజయవంతంగా సేవలను అందించాలని కోరారు.

## గ్రంథాలయాలలో పాఠకులకు, ఉద్యోగార్థులకు అందుబాటులో అవసరమైన పుస్తకాలు



**మంచిర్యాల, జనవరి 04 (మన వార్త ప్రతినిధి):** గ్రంథాలయాలలో పాఠకులకు, ఉద్యోగార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి గ్రంథాలయంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ, విద్యా రంగం, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, సామాగ్రి సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టి అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పాఠకులకు, అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెవీ వెహికల్ డ్రైవర్స్ లకు, ఆటో డ్రైవర్లకు ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది




**సిద్దిపేట జిల్లా,జనవరి 4,( మన వార్త ప్రతినిధి )** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకునిసిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారులు డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ ఆదేశానుసారం ఇద్దరు మెడికల్ ఆఫీసర్స్ 9 మంది సిబ్బంది తో సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద ఉదయం తొమ్మిది గంటలనుండి మధ్యానం ఒకటి గంటల వరకు హెవీ వెహికల్ డ్రైవర్స్ లకు, ఆటో డ్రైవర్లకు ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సిద్దిపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ , ఏఎంవిఐ శ్రీకాంత్ రెడ్డి,కానిస్టేబుల్నివిక్టోరియా ,హోమ్గార్డ్స్ అష్రఫ్, రామేశ్వర్ వెంకటేష్ నరేష్ లు మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ మనోహర్ డాక్టర్ మానస మరియు సిబ్బంది పాల్గొన్నారు.ని ఇందులో భాగంగా ఎంవీఐ శంకర్ నారాయణ, మాట్లాడుతూ డ్రైవర్ లు ఆరోగ్య విషయం లో జాగ్రత్తలు పాటించాలని ధూమపానం మధ్య పానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని ,శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండటం డ్రైవింగ్ వృత్తిలో ఉన్నవారికి చాలా అవసరం అని పేర్కొన్నారు.

## అల్వాల్‌లో కుటుంబ వివాదం హత్యకు దారి తీసింది

**-కత్రలతో దాడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడి మృతి...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 4 మన వార్త :**అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ కుటుంబ అంతర్గత వివాదం చివరకు హత్యగా మారిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆనంద్ రావు నగర్,



అల్వాల్‌కు చెందిన తిలక్ రాజ్ (23) అనే యువకుడుని కత్రలతో దాడికి గురై తీవ్ర గాయాల పాలవగా, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్య రాత్రి సమయంలో తిలక్ రాజ్‌పై లక్మన్ యాదవ్, సోను యాదవ్, రాము, ఆంజి అనే వ్యక్తులు కత్రలతో దాడి చేసినట్లు సమాచారం. అకస్మాత్తుగా జరిగిన ఈ దాడిలో తిలక్ రాజ్‌కు తలతో పాటు శరీరంలోని పలు భాగాలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. ఘటన అనంతరం స్థానికులు వెంటనే స్పందించి తీవ్రంగా గాయపడిన తిలక్ రాజ్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఆదివారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటలకు చికిత్స పొందుతూ తిలక్ రాజ్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. యువకుడి మృతి వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ప్రాథమిక విచారణలో నిందితులు మరియు మృతుడు పరస్పర బంధువులేనని పోలీసులు వెల్లడించారు. కుటుంబంలో కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్గత వివాదాలే ఈ దుర్ఘటనకు కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు. చిన్న విషయాలపై మొదలైన వాగ్వాదం చివరకు హింసాత్మకంగా మారి యువకుడి ప్రాణాలు తీసినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి ఆధారాలను సేకరించారు. ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేస్తూ, ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.నిందితులు ఘటన అనంతరం పరారీలో ఉన్నట్లు సమాచారం. వారిని త్వరలోనే పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల ఆచూకీపై గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు.కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని అల్వాల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ ఘటన మరోసారి కుటుంబ వివాదాలు హింసకు దారి తీస్తే ఎలాంటి విషాదాలు సంభవిస్తాయో సూచిస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ మహేష్ చారికి పరామర్శ, ఆర్థిక సహాయం




**ఎల్కతుర్తి జనవరి 04 మన వార్త ప్రతినిధి**ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో హనుమకొండ లోని ఓజస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారిని ఆంధ్రప్రభ జర్నలిస్ట్ జనగాని ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు గోడిశాల అర్జున్ గౌడ్ పరామర్శించారు.నిఈ సందర్భంగా మహేష్ చారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు ఆర్థిక సహాయంగా రూ.5,000లను అందజేశారు. అలాగే ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ జర్నలిజం రంగంలో క్రియాశీలకంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## సింగపూర్ లో ఆత్మీయ సమ్మేళనం




**మల్యాల, జనవరి 04(మన వార్త ప్రతినిధి)** సింగపూర్ లో 20 ఏళ్ల నుంచి నివసిస్తున్న తెలుగువారు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. సింగపూర్లోని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డ వారంతా ఒకే వేదికపై కలిశారు. దీంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని తమ కష్టసుఖాలను పంచుకున్నారు. అనంతరం ఆటపాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లాకు చెందిన బైరి రవి, పెద్ది శేఖర్, భూక్య రాజేందర్ ఆర్గనైజర్స్ గా వ్యవహరించారు.

## స్వర్ణగిరిలో ఘనంగా ధనుర్మాసోత్సవాలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 4** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజు అండాల అమ్మవారికి నవ కలశ పంచామృతాభిషేకాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. నేటి ఉదయం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని గత నెల 30 నుండి జనవరి 8 వ తేదీ వరకు నిర్వహించే వైకుంఠ ఏకాదశి వేడుకలలో భాగంగా కుటుంబ సభ్యులతో స్వర్ణగిరీశున్నీ దర్శించుకున్నట్లు తెలిపారు. ఈరోజు మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి , పి.వి శ్రీనివాస రావు కుటుంబ స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు విచ్చేసిన అతిథులకు వేద ఆశీర్వాసనం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ వారికి స్వామివారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందజేశారు.

## మహాసభలలో వినూత్న పోరాటాలకు శ్రీకారం-17వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మందమర్రి, జనవరి 04 (మన వార్త ప్రతినిధి):** యూనియన్ బ్రాంచ్ కమిటీలో పూర్తిస్థాయిలో యువకులకు అవకాశం కల్పించామని పట్టణంలో జరుగు మహాసభలతో మరింత నూతన ఉత్సాహంతో సంస్థను కాపాడుకునేందుకు, కార్మిక సమస్యలపై





సరికొత్తగా పోరాటాలకు రూపకల్పన చేస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ లు తెలిపారు. యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు లింగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, పట్టణంలో జనవరి 17, 18న జరుగు యూనియన్ 17వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు గోపాల్, రాజేందర్ లు మాట్లాడుతూ, సింగరేణికి రావాల్సిన బకాయిలు రాకపోవడంతో కార్మికులకు ఇవ్వాల్సిన డిఏ సైతం ఇవ్వడం లేదని, అధికారులకు పిఆర్పి ఇవ్వడంలేదని, సంస్థ మెల్లిమెల్లిగా ఆర్థిక సంక్షోభంలోకి నెట్టపడే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి నిధులని వాడుకుంటున్న ప్రభుత్వాలు బకాయిలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోను సింగరేణి కార్మికులకు సొంతింటి కల, పెర్క్స్ మీద ఐటి మాఫీ, మారుపేర్ల సమస్య, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను పరిష్కరిస్తామని చెప్పి, గెలిచాక పట్టించుకోవడంలేదని, ఈ పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పాలకులకు ప్రతికూల ప్రభావాలు ఎదురుకాక తప్పదన్నారు. లేబర్ కమిషనర్ సింగరేణికి నిర్వహించిన రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసిందని యాజమాన్యం అన్ని యూనియన్లను సమానంగా చూడాలని, మాస్టర్లు పడి పైన తిరిగే నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం సానుకూలత వ్యక్తం చేసిందంటూనే కాలం గడుపుతున్నారని, 150 మస్టర్లు లేకుంటే ఇప్పటికే పలువురికి ఇంక్రిమెంట్లు కోత విధించడం, డిస్మిస్ లెటర్లు ఇవ్వడం వంటివి జరుగుతున్న గుర్తింపు సంఘం నాయకులు మౌనంగా ఉంటూ, పైన పైన తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల విధులకు వెళ్లిన కార్మికులకు ఓడి ఇప్పిస్తామని, నాణ్యమైన బాట బూట్లు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో యాజమాన్యంకు అనుకూలంగా ఉంటున్న గుర్తింపు సంఘం, సర్కార్ సంఘాలు రెండు కలిసి కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకిస్తూ, బొగ్గు రంగం పట్ల ప్రభుత్వ యాజమాన్య విధానాలకు నిరసనగా ఫిబ్రవరిలో జరిగే సమ్మెలో కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొని, సమ్మె హక్కును తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు జడల ప్రవీణ్, దెబ్బటి శ్రీనివాస్, ఆర్గనైజర్లు చైతన్య రెడ్డి, లింగాల రమేష్,నివివిధ గనుల పిట్ కార్యదర్శులు నాగవల్లి శ్రీధర్, బుద్ధ సురేష్, భేతి భరత్, బద్రి ఆదర్శ్, ఆర్ శ్రీనివాస్, జుట్టు అజయ్, దుర్గం రాంబాబు లు పాల్గొన్నారు.

## యువత స్వయం కృషితో ఎదగాలి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి జనవరి 4 మన వార్త ప్రతినిధి** మాన్విత లేడీస్ కార్నర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కడ్తాల్ జడ్పిటిసి దశరథ్ నాయక్‌నికడ్తాల్ మండల గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ చెందిన శీను మమత కడ్తాల్ మండల కేంద్రంలో మన్విత లేడీస్ కార్నర్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగింది.ముఖ్య అతిథులుగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ గారు పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈసందర్భంగావారుమాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగడం ఎంతో గొప్ప విషయమని అలా స్వయంకృషితో ఎదగాలని దృఢ నిశ్చయంతో శీను మమత మాన్విత లేడీస్ కార్నర్ పెట్టడం జరిగిందని ఈరోజు మాన్విత లేడీస్ కార్నర్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగిందని వారు మంచి లాభాలతో ముందుకు వెళ్లాలని వారు అన్నారు.శీను మమత దంపతులను దశరథ్ నాయక్ గారు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## ఆడబిడ్డ పెళ్లికి ఆపద్బాంధవుడిలా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సాయం చేసిన కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి. జనవరి 4 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలోని సలార్ పూర్ గ్రామంలో సుల్తానా గఫూర్ జానీ దంపుతుల కూతురు, కౌసర్ బేగం పెండ్లికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ గారు 21,000 రూపాయలు పట్టుచీర ఇవ్వడం జరిగింది. అలాగే సోలార్ పూర్ గ్రామ సర్పంచ్ ప్రియా రమేష్ 21000 రూపాయలు తమ వంతు సాయం చేయడం జరిగింది. పెళ్లికూతురు తల్లిదండ్రులు సుల్తానా గఫూర్ జానీ మాట్లాడుతూ కడ్తాల్ మండలం కేంద్రంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ గారిని సోలార్ పూర్ గ్రామ సర్పంచ్ ప్రియా రమేష్ గారికి తమ బిడ్డ పెండ్లి కోసం సహాయం చేయమని అడగగా వెంటనే ఆయన ఒక పెద్దన్న ల కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తమ కూతురు పెళ్లి కోసం 21000 రూపాయలు పట్టుచీర పెట్టడం జరిగిందని అలాగే సర్పంచ్ ప్రియా రమేష్ 21 వేల రూపాయలను ఇవ్వడం జరిగిందని ఇద్దరు బిఆర్ఎస్ నాయకులకు తమ కుటుంబ సభ్యుల తరఫున శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియా రమేష్.బాబా. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట నూతన పాలకవర్గానికి ఆర్ఎంపీ ,పీఎంపీ వైద్యుల సన్మానం...



**ఇల్లంతకుంట,జనవరి 04 (మన వార్త ప్రతినిధి);**నూతనంగా ఎన్నికైన ఇల్లంతకుంట మండల కేంద్రంలో సర్పంచ్ మామిడి రాజు,ఉపసర్పంచ్ రాజు మరియు వార్డు మెంబర్ కార్తీక్‌ను మండల ఆర్ఎంపీపీ ఎంపీ వైద్య మిత్రులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి,ప్రజారోగ్య సేవల విస్తరణ కోసం పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుద్దెడ రాజు,ఉపాధ్యక్షులు వోల్లాల రాజు,గూడెల్లి అంజి,ప్రధాన కార్యదర్శి జిగ్గిరాజు,గౌరవాధ్యక్షులు రేపాక కనకయ్య,ఎథిక్స్ కమిటీ చైర్మన్ లింగంపల్లి మల్లయ్య,క్యాషియర్ వెంకటస్వామి,మాజీ అధ్యక్షులు పర్షరాం,వినోద్,సాయి కిరణ్,రాములు తదితరులు పాల్గొన్నారు.అలాగే వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ వైద్యులు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## కెసిఆర్ ఫామ్ హౌస్ ముట్టడి



**సిద్దిపేట జిల్లా, జనవరి 4, ( మన వార్త ప్రతినిధి)** మాజీ సీఎం గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రాన్ని కాంగ్రెస్ నాయకులు ముట్టడించారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ధర్నాకు దిగారు కెసిఆర్ అసెంబ్లీ వెళ్లి నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం పై మాట్లాడాలి లేదంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అసెంబ్లీకి రావా గజ్వేల్ ప్రజలవి ఓట్లు కావా అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు గజ్వేల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేసీఆర్ అసెంబ్లీకి ఒక్కరోజు మాత్రమే హాజరై నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను ప్రస్తావించ కుండ ఫామ్ హౌస్ కు వెళ్ళిపోవడాన్ని నిరసిస్తూ ఈ ధర్నా చేపట్టినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు.

## పాలమూరు అన్యాయం కావడానికి ప్రధాన కారకుడు కెసిఆరే కల్వకుర్తి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి




**కల్వకుర్తి.జనవరి.04 మన వార్త ప్రతినిధి.**పదేళ్ల పాలనలో కేసీఆర్ మొత్తం దోచుకున్నారు పాలమూరుకు అన్యాయం చేసింది కేసీఆరే,పాలమూరు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆయనను ఎంపీగా గెలిపించారు,ఐదేళ్ల పాలమూరు ఎంపీగా ఉండి.. పార్లమెంట్లో ఒక్కరోజైన మాట్లడారా? చివరికి మీకు ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే.కేసీఆర్ అధికారం దిగే మూడేళ్ల ముందు నుండి ఈ ప్రాజెక్టులపై ఒక్క తట్టెడు మట్టి కూడా ఎత్తలేడు, తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనేపనులుమొదలుపెట్టాము, ఇప్పటికే సుమారు 7 వేల కోట్లు పాలమూరు-రంగారెడ్డి కోసంఖర్చుపెట్టాము.తెలంగాణ ప్రజలను పదేళ్ల పాటు మోసం చేసిన కేసీఆర్ ఇరిగేషన్ విషయంలో ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ గా డిమాండ్ చేస్తున్నాము.తాముఎలాంటిరాజకీయంలేకుండాచిత్తశుద్ధితో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాము అని స్పష్టం చేస్తున్నాము.

# భర్తను కోల్పోయి దీన స్థితిలో వికలాంగురాలు...

## ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు

**–నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలవండి...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 4, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గంగమొల్ల (వడ్ల) నర్సింలు(60) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మరణించడం జరిగింది. అతని భార్య లక్ష్మి వికలాంగురాలు వారికి పిల్లలు లేరు,చిన్న గుడిసెలో నివాసం ఉంటున్నారు. కటిక పేదరికంతో జీవనం సాగిస్తున్న లక్ష్మి భర్తను కోల్పోవడంతో భర్తకు అంతిమ సంస్కారాలు చేయడానికి డబ్బులు లేక దిక్కుతోచని స్థితిలో ఆర్థిక సహాయాన్ని అర్థిస్తుంది. వికలాంగురాలు పరిస్థితి చూసి గ్రామ ప్రజలు తగినంత ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబాలకు సహాయం అందించే ఆర్థిక సేవ సంస్థలు ముందుకు రావాలి. ప్రజా ప్రతినిధులు యువకులు పెద్ద మనసుతో ఈ క్రింది నంబర్ ఫోన్ పే,గూగుల్ పే నెంబర్ 9666553775 కు ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తులు కోరారు.



# అధికారుల నిర్లక్ష్యమే హర్షిత మృతికి కారణం...

**–సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్...**

**బెజ్జంకి, జనవరి 4( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన గుర్రం హర్షిత సిద్దిపేట జిల్లా మిట్టపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో నిన్న మరణించడం జరిగింది ఆ కుటుంబాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే హర్షిత మరణించడం జరిగిందని సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కనీస వసతులు లేవని, హాస్టల్లో సాయంత్రం భోజనం చేసిన విద్యార్థులు భోజనం అనంతరం హర్షిని స్పృహ తప్పి కింద పడిపోయింది వెంటనే సిబ్బంది విద్యార్థినికి ప్రాథమిక చికిత్స అందించకపోవడం సరైన సమయంలో ఆసుపత్రికి తీసుకపోకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంగా కనిపిస్తుంది, హాస్టల్లో విద్యార్థినులను పర్యవేక్షించే సిబ్బంది లేకపోవడం దురదృష్టకరం, హాస్టల్లో అందుబాటులో ప్రాథమిక చికిత్స చేయడానికి సిబ్బంది లేకపోవడం వలన ఈ సంఘటన జరిగిందని, అలాగే హాస్టల్లో సీసీ కెమెరాలు పనిచేయటం లేదని సిబ్బంది చెప్పడం సరైనది కాదు, ఈ సంఘటనపై ఉన్నతాధికారులు సమగ్రమైన విచారణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది, బాధిత కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి గ్రామ సర్పంచ్ బీగుల్ల మోహన్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బొమ్మిడి సాయి కృష్ణ , సిపిఎం మండల కమిటీ సభ్యులు సంఘ ఎల్లయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బాలిక మృతి కారణమైన వారిని వెంటనే శిక్షించాలి



**–కల్లేపల్లి గ్రామ సర్పంచ్ బిగుల్ల మోహన్...**

**బెజ్జంకి,జనవరి3( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండంలోని కల్లెపల్లి గ్రామ సర్పంచ్ బిగుళ్ల మోహన్ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కనీస వసతులు లేకపోవడం, పర్యవేక్షణ లేకపోవడం ప్రాథమిక చికిత్స చేయడానికి సిబ్బంది లేకపోవడం చాలా దురదృష్టకరమని సరైన సమయంలో సిబ్బంది స్పందించి ఉంటే విద్యార్థిని అన్నారు , సంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు, సరైన సమయంలో అధికారులు స్పందించి ఉంటే ఇంత ఘోరం జరిగేది కాదని అన్నారు వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**–మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 4, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన గంగమొల్ల నర్సింలు(60)అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ ఆదివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు సిలివేరి కిష్టయ్య గౌడ్,మ్యాకల శ్రీనివాస్,కొండనోళ్ల కర్ణాకర్, రవి,కుమ్మరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి, కోతుల బెడదతో విముక్తి



**చిన్న శంకరంపేట జనవరి 4: ( మనవార్త ప్రతినిధి)** సర్పంచులు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి గ్రామాల్లో కోతుల బెడద నుండి విముక్తి కల్పిస్తున్నారు. చిన్న శంకరంపేట మండలంలోని జంగరాయి గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి గ్రామంలో కోతుల బెడద నుండి అపడేందుకు కోతులను బంధించి అటవీ ప్రాంతంలో వదులుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు తాగుతామన్నారు

# సేవాలాల్ మహారాజ్ దేవాలయ స్లాబ్ నిర్మాణానికి 8 లక్షల రూపాయల విరాళం అంతజేసిన టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి. జనవరి 4 మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలంనిబల్సులపల్లి తండానిసేవలాల్ మహారాజ్, హనుమాన్,తుల్జా భవాని, మరియులింగబసవేశ్వరస్వామి వార్ల గడప ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీరాష్ట్రనాయకులు& టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అలాగే నిర్మాణంలో ఉన్న సేవాలాల్ మహారాజ్,హనువమాన్,లింగబసవేశ్వర స్వామిమరియుతల్జాభవాని మాతఆలయపనులనుపరిశీలించితదుపరిమాట్లాడుతూ బల్సులపల్లి తండాలో ఇంత పెద్ద ఎత్తున నిర్మిస్తున్న ఆలయాల నాలుగు ఆలయాలు అభివృద్ధికి తన వంతు సహకారంగా స్లాబ్ నిర్మాణానికి ఎనిమిది లక్షలు అంచనా వ్యయం స్టీల్ అందిస్తానని తెలుపుతూదేవాలయాలు కేవలం ప్రార్థన స్థలాలే కాకుండా మన ఆధ్యాత్మిక సంపద అని,మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలైనదేవాలయాలు,కొత్త నిర్మాణాలతో మన భవిష్యత్ తరాలకు అందించే ప్రయత్నాలు గొప్ప శుభపరిణామంగా పేర్కొంటూ, ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలోసర్పంచ్ పాత్లవత్ విజయదాస్ నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్,ఆలయ కమిటీ చైర్మన్ దాస్ నాయక్, ప్రెసిడెంట్ కిషన్ నాయక్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, వస్య నాయక్, జనరల్ సెక్రటర్ యాదగిరి,జాయింట్ సెక్రటరీ రమేష్, బాలకృష్ణ, ట్రెసరర్ రవి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బాలు నాయక్, బధ్య నాయక్, అడ్వైసర్ దేవ్యానాయక్,రాజేష్ నాయక్ లతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆల్వాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల దీక్ష శిబిరం

**–ఉద్యమకారులకు స్థలం, పెన్షన్, గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 4 మన వార్త:** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ టీయూఎఫ్ టి యు ఎఫ్ తెలంగాణ ఉద్యమకారుల ఫారం) ఆధ్వర్యంలో ఆల్వాల్‌లో నిర్వహించిన దీక్ష శిబిరం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమకారులు ఈ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారులను ప్రభుత్వాలు విస్మరించడం తగదని అన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, నెలకు 25,000 పెన్షన్ మరియు ప్రత్యేక ఉద్యమకారుల గుర్తింపు కార్డు ఇవ్వాలని స్పష్టంగా డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో జైలు జీవితం అనుభవించిన వారు, లాఠీ ఛార్జీలు ఎదుర్కొన్న వారు, ఉపాధి కోల్పోయిన ఉద్యమకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. టీయూఎఫ్ అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ. తెలంగాణ సాధన ఉద్యమం వ్యక్తుల కోసం కాదని, ప్రజల ఆత్మగౌరవం కోసం సాగిందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది ఇప్పటికీ ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మాటలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, డోలి సుధీర్, వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూడ ఉద్యమకారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఉద్యమకారుల గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల అనేక మంది ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెలిమెల మహేష్, జావీద్, రాపర్తి చంద్రశేఖర్, అంహనేయులు తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉద్యమ సమయంలో ఎదుర్కొన్న అనుభవాలను గుర్తు చేసుకుంటూ, తెలంగాణ సాధన కోసం తాము చేసిన త్యాగాలు వృథా కాకూడదని కోరారు. నిదీక్ష శిబిరంలో పాల్గొన్న ఉద్యమకారులు ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా టీయూఎఫ్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని నాయకులు ప్రకటించారు.



# మధిర మునిసిపాలిటీకి ఇందిరమ్మ ఇండ్లు రావా?



**–సయ్యద్ ఇక్బాల్...**

**మధిర,జనవరి4( మన వార్త):** మధిర టౌన్ 2అంవార్డ్ బి.ఆర్.ఎస్ నాయకులు సమావేశంలో ఖమ్మం జిల్లా,వైరా,సత్తుపల్లి మునిసిపాలిటీల్లో పేదలకు ఇందిరమ్మ ఇళుపంపిణీ చేశారు.ని అయితే అదే జిల్లాలో ఉన్న మధిరకు ఎందుకు ఇవ్వలేదు? ఇందిరమ్మ ఇండ్లు ఎందుకురావట్లేదు,నిమధిర నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం అయిన మల్లు భట్టి విక్రమార్క ఉన్నా, ఇక్కడి పేదలు మాత్రం ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. నిమాకు G+1 ఇళ్లు అవసరం లేదు, ఖాళీ స్థలం ఉన్న వారికి ఇస్తే చాలు ని మధిర కేవలం ఒక మునిసిపాలిటీ మాత్రమే. నిG+1 ఇళ్లు కట్టాలంటే కనీసం 2 సంవత్సరాలు పడుతుందిలిని ఆ రెండు సంవత్సరాల్లో:నిపేదల పరిస్థితి మారదునిఇళ్ల సమస్య అలాగే ఉంటుందినిఅప్పటికి ఉప ముఖ్యమంత్రి కూడా పదవిలో ఉండకపోవచ్చు,నిఅందుకే మేం స్పష్టంగా చెబుతున్నాంనిభవిష్యత్తు ప్రణాళికల పేరుతో పేదలను మభ్యపెట్టవద్దు. నిఇప్పుడే సాధ్యమైన వరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయండి. నిమధిర ప్రజలు ఇందిరమ్మ అర్హులు కాదా మధిర లో నిరుపేదలుభట్టి కి కనిపించడం లేదా. ఎన్నికలలో చేసిన వాగ్దానాలు బూటకపు మాటలేనా ఇందిరమ్మ ఇల్లు కోసం ఎన్నాళ్ళు వేచి ఉండాలి. రాబోయే మధిర మునిసిపాలిటీ ఎన్నికలకంటే ముందేనిఇందిరమ్మ ఇళ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి లేదంటే భవిష్యత్తులో జరగబోయే మున్సిపల్ ఎలక్షన్ లొకాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు అన్నారు ఇందిరమ్మ ఇల్లు అనేది దానం కాదు మీరు తీరుస్తానన్న వాగ్దానం మధిర లో నివసించే ప్రజలకు మాటలు కాదు చేతలతో పని చేయించి చూపించాలి అని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు

# పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన జల్లి మోహన్



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 4, మనవార్త.** చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి కుంటలో నివసిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్త రాంబాబు ఇంట్లో వాటర్ హీటర్ కారణంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, ల్యాప్‌టాప్ సహా ఇంట్లోని విలువైన సామాను పూర్తిగా కాలిపోయింది. ఈ అకస్మాత్తు ఘటనతో రాంబాబు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, జల్లి మోహన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం పదివేల రూపాయలను అందజేయడం జరిగింది. అలాగే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫోన్ ద్వారా రాంబాబు ని పరామర్శించి, త్వరలోనే స్వయంగా వారి ఇంటికి వచ్చి పరిస్థితిని పరిశీలిస్తానని, మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడి మరింత ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులునిగుడి మధుసూదన్ రెడ్డి, ముక్కాల రామకృష్ణ, ఈరెల్లి రవీందర్ రెడ్డి, శనిగరం తిరుమలేష్, రాచలూరి రామకృష్ణ, కోలాని సంతోష్ రెడ్డి, ఫోటోల రాజు, సదానంద చారి, యాదగిరి, పోచయ్య, ఠాకూర్ ఉమేష్ సింగ్, కటకం సంజయ్,రేణుక, పాల్గొన్నారు.

# చిల్కానగర్ విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 4, మనవార్త.** చిల్కానగర్ బ్రహ్మంగారి గుట్ట బ్రహ్మంగారి ఆలయంలో చిల్కానగర్ విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో విశ్వకర్మ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పోతుకునూరి సీతారాములు చారి, ప్రధాన కార్యదర్శి అలుగోజు ప్రసాద్ చారి, కోశాధికారి కట్టోజు వెంకటరామ నర్సయ్య చారి, గౌరవ సలహాదారులు వడ్లూరి రాజయ్య చారి,కొండోజు అశోక్ చారి, మారోజులక్ష్మీనారాయణ చారి, నీలకంఠం చారి, రాళ్ల బండినరసింహ చారి, పోలోజు నరసింహ చారి, యానోజు నరసింహ చారి, కొత్తోజు పరిపూర్ణాచారి, ఇంద్రకంటి వెంకటాచారి, టికటపల్లి నరసింహ చారి, చేపూరి బ్రహ్మాచారి, తిప్పర్తి శంకరాచారి, చింతపట్ల బ్రహ్మాచారి, చేపూరి వీరాచారి, పబ్బోజు పాండు చారి,కొత్తోజు చంద్రంచారి, శివకోటి శ్రీధర్ చారి, బైరోజు ఆంజనేయులు చారి, చొల్లేటి అశోక్ చారి, గొల్లపల్లి సత్యనారాయణ చారి, వెల్దుర్తి బాలచారి, కంచోజు సుదర్శన చారి,, సంబోజు వెంకటేష్ చారి, వేమునూరి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నార్నూర్ షరీఫ్ దర్గాలో సందల్ ఉర్సు ఉత్సవాలు...



**జనవరి 4(మనవార్త)** నార్నూర్ షరీఫ్ మండల కేంద్రంలోనినిహజ్రత్ సాహదుల్లా హుస్సేనీ దర్గా సోమవారం సాయంత్రం సందల్ ఉర్స్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు దర్గా షరీఫ్ సదర్ ఇంతియాజ్ ఖాన్ తెలిపారు. 1990 నుంచి నిర్వహించే ఈ సందల్–ఉర్స్ కార్యక్రమంలో మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల ప్రజలతో సహా తెలంగాణలోని హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. సందల్ ఉత్సవ ర్యాలీ మగ రీబ్ అనంతరం మండల కేంద్రంలోని ఇంతియాజ్ ఖాన్ సాబ్ ఇంటి నుంచి గుర్రంపై ప్రారంభమై వీదులగుండా దర్గా షరీఫ్నకు చేరుతుందన్నారు. హజరత్ సయ్యద్ సాదుల హుస్సేనీ బాబా బాబ నవాజ్ మధర్ పై హజరత్ సయ్యద్ మొయినుద్దీన్ బాబా చేతుల మీదుగా చాదర్ సమర్పణ అనంతరం ఆనంతరం సామూహిక ప్రార్థలను చేస్తామన్నారు. రాత్రి పూట మహారాష్ట్రకు చెందిన కళాకారుల కవ్వాలీ కార్య క్రమం ఉంటుందన్నారు. ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 4, మనవార్త.** బోడుప్పల్లో శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వకర్మ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, రాసాల వెంకటేష్ యాదవ్, సామల పవన్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వకర్మ కులస్తులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి నైపుణ్యం, శ్రమ దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. విశ్వకర్మల సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాలు, వృత్తా?భివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే సంఘాల ద్వారా విశ్వకర్మల హక్కులు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.నినూతన సంవత్సరంలో విశ్వకర్మ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.నిఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి విశ్వకర్మ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గశీ ప్రమాణ స్వీకారం..



**జమ్మికుంట, జనవరి 04( మన వార్త (ప్రతినిధి):** వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం సువర్ణ ఫంక్షన్ హాల్లోని జరిగినది. అధ్యక్షులుగా గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి గా రేణికుంట రాజు, ఆర్థిక కార్యదర్శి అయితు శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందుల కిషోర్, రీజన్ ఇంచార్జ్ పవిత్ర శ్రీనివాస్, గవర్నర్ బాలమోహన్, వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజ భాస్కర్ , క్యాబినెట్ ట్రెజరర్ కుంకుముట్టి వెంకటేశ్వర్లు, ఐపిసి గంప సురేందర్, ఆర్ సి రామిడి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు ఆకినపల్లి శ్రీనివాస్, అయిత సుధాకర్, గందెప్రవీణ్ కుమార్, రావికంటి మధు, రావికంటి నీలకంఠం, వ్యాంసాని రమేష్, సుద్దాల శ్రీనివాసు, లంకలపల్లి శరత్, జెడ్ సి అయితు రమేష్, అఖిలాండం వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వెలగని లైట్లు, కూడలి చీకటి..



**జమ్మికుంట, జనవరి 04( మన వార్త (ప్రతినిధి):** లైట్లు వెలగకపోవడంతో అంబేద్కర్ కూడలి చీకటి మయమైంది.గత వారంరోజులుగా పట్టణంలోని అంబేద్కర్, మోత్కులగూడెం చౌరస్తా లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు గత వారంరోజులుగా వెళగకపోవడంతో కూడలిలో చీకటి అలుముకొన్నది. రిక్వెస్ట్ బస్ స్టాప్,రద్దీ ప్రదేశం కావడంతో ప్రయాణికులు ప్రజలు పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దాటాలంటే భయపడుతూ వెళ్ళాల్సి వస్తుంది.చీకట్లో వాహనాలు కనిపించక, వాహదారులకు వ్యక్తులు కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.మున్సిపల్ అధికారులు స్పందించి హైమాస్ట్ లైట్లకు మరమత్తులు చేయాలి ప్రజలు కోరుతున్నారు.

## నూతన పాలకవర్గానికి క్యాలెండర్,లడ్డు ప్రసాదం అందజేత





**బెజ్జంకి, జనవరి 4(మన వార్త (ప్రతినిధి)** నూతన సంవత్సర క్యాలెండర్ అందజేయడం జరిగింది.సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో ఆదివారం మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారం ఇటీవల స్థానిక ఎన్నికల్లో ఎన్నికైన గ్రామ పాలక వర్గానికి నూతన సంవత్సర క్యాలెండర్ తో పాటు దక్షిణ కాశిగా పిలిచే వేములవాడ రాజ రాజేశ్వర స్వామి వారి ప్రసాధాన్ని గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య గ్రామపంచాయితీ పాలకవర్గానికి ఎమ్మెల్యే పి ఏ వెంకట రమణ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పాలక వర్గం ఉత్సాహంగా పని చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుగ్యాని లావణ్య,పంతంగి వెంకటేష్ గౌడ్, కొంకటి సంపత్, సీత రేణుక, కొంకటి సురేష్, దూశెట్టి రాజిరెడ్డి యూత్ కాంగ్రెస్ బెజ్జంకి మండల వైస్ ప్రెసిడెంట్ బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పురపోరుకు సిద్ధమవుతున్న ఆశావహులు

## ప్రజల చూపు ఎవరి వైపో చూడాలి



- జమ్మికుంటలో మాజీల, ఆశావహుల హడావిడి...
- కొంతమంది మాజీ కౌన్సిలర్ల పై ప్రజలు సుముఖత...
- కొన్ని వార్డులలో మాజీ కౌన్సిలర్ల పై బహిరంగంగా విమర్శలు...
- రిజర్వేషన్ల పై గుబులు...

**జమ్మికుంట, జనవరి 04( మన వార్త (ప్రతినిధి):** జమ్మికుంటలో చాలామట్టుకు మాజీ కౌన్సిలర్లు మళ్లీ పోటీకి సిద్ధమవుతున్నారు.తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో మునిసిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఆశావాహుల్లో అలజడి మొదలైంది. కాని రిజర్వేషన్లు తమకు అనుకూలంగా ఉంటాయా లేదా అని ఉత్కంఠత నెలకొంది. ముఖ్యంగా రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. విజయమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. మాజీ కౌన్సిలర్లు మరొకసారి అవకాశం ఇవ్వాలని, ఆశావాహులు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వార్డుల్లో తిరుగుతూ ఓటర్లను వేడుకుంటూ మచ్చిగా చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.తమ వార్డులలోని ఓటర్ల ఓట్లు ఎక్కడ వున్నాయోనని ఓటర్ లిస్టులతో కుస్తీ పడుతున్నారు.కొత్త ఓటర్ల జాడ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. పంచాయితి ఎన్నికలలో ప్రధాన పార్టీలకు జోస్ పెంచడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న తరుణంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నాయి. వచ్చే నెలలో మున్సిపాల్ ఎన్నికలు జరుగుతాయని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారు. ముఖ్యంగా కొన్ని వార్డులలో ప్రజలు ఇంతకుముందు ఉన్న కౌన్సిలర్లను ఘాటుగానే విమర్శిస్తున్నారు. గెలిచే వరకు ఒక లెక్క, గెలిచినంక మరో లెక్క ఉంది వారి పోకడ అని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అభివృద్ధి చేసిన మాజీ వార్డు కౌన్సిలర్లను మేము మర్చిపోమని వారిని గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేస్తున్నారు. దీనితో పట్టణంలో రాజకీయం వేడెక్కింది.ఐతే మాజీలకు కాకుండా ఈసారి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ప్రజల్లో చర్చ మొదలైంది.వార్డుల్లో పోటీదారుల సంఖ్య ఎక్కువగా ఉంటాయని చెపుతున్నారు. మొత్తానికి ప్రజల చూపు ఎవరి వైపు ఉందో, వారు ఎవరిని గెలిపిస్తారో చూడాలి మరి.




# మేడారం మహాజాతర 2026కు సర్వం సిద్ధం





- ఈనెల 20లోపు పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవం...
- కోట్లాది భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి...
- గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు...
- మంత్రిలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క...

**మేడారం, జనవరి 4:** వీరుల త్యాగాలతో విరాజిల్లిన నేల, కోట్లాది భక్తుల భక్తిభావంతో ఉప్పొంగే తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర 2026కు అన్ని ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈనెల 20వ తేదీలోపు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మేడారం జాతర శాశ్వత పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.నిఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మేడారం మహాజాతర కోసం అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. కోట్లాది భక్తుల కొంగుబంగారమైన శ్రీ సమ్మక్క, సారలమ్మల దయతో అన్ని పనులు సకాలంలో పూర్తవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. గిరిజన ఆచారాలు, సంప్రదాయాలకు భంగం కలగకుండా జాతర ప్రాంగణాన్ని ఆధునీకరిస్తున్నామని స్పష్టం చేశారు.ఖమ్మం పర్యటన అనంతరం మేడారంలో జరుగుతున్న ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎంపీ బలరాం నాయక్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు చెప్పారు.మేడారం శాశ్వత అభివృద్ధి పనులు నిర్విరామంగా కొనసాగుతున్నాయని, రాతి కట్టడాలు వందల ఏళ్లపాటు నిలిచేలా నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి వివరించారు. జంపన్నవాగు వద్ద స్నాన ఘట్టాలు, నీటి వసతి, విశాలమైన రహదారులు, సెంట్రల్ లైటింగ్, పచ్చదనం, ఆదివాసీ శిల్పాలతో కూడళ్ల అభివృద్ధి వంటి పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరను చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క స్పష్టం చేశారు.




# తెలంగాణకు ద్రోహం కాంగ్రెస్ చరిత్రే: కేటీఆర్




**హైదరాబాద్, జనవరి 4 :** ఆనాడైనా, ఈనాడైనా తెలంగాణకు ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, నదీ జలాల విషయంలో కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా చేస్తున్న ద్రోహాల పరంపరను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారని తెలిపారు.శాసనసభలో జరుగుతున్న పరిణామాలపై స్పందించిన కేటీఆర్, సభానాయకుడి స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవర్తన వినాశన దిశగా ఉందని విమర్శించారు. అధికార మదంతో, అహంకారపూరిత వ్యాఖ్యలతో సభా మర్యాదను దిగజార్చుతున్నారని ఆరోపించారు. తెలంగాణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన నాయకుడు కేసీఆర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.



# సెల్ఫీతో బయటపడ్డ ప్రాణాంతక వ్యాధి?



ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరు టెక్నాలజీతో పాటు పరుగులు పెడుతున్నారు. ఒకప్పటి వారి జీవన విధానం ప్రజెంట్ వారి జీవనశైలిలో కూడా మార్పులు గమనిస్తూనే ఉన్నాం. అందరి చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉంటుంది. ఏ ప్రదేశానికి వెళ్లిన సెల్ఫీ దిగుతూ సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది. అయితే అమెరికాకు చెందిన ఒక మహిళ న్యూయార్క్ లో పర్యటనకు వెళ్లింది. అక్కడ ఆమెకు ఒక వింత అనుభవం ఎదురైంది. సందర్శన సమయంలో సెల్ఫీ తీసుకుంటుంది. ఈ క్రమంలో ఆమె విచిత్రమైన మార్పును గమనించింది. ఇది ఏంటి అని వెంటనే వైద్యున్ని సంప్రదించగా అది బ్రెయిన్ ట్యూమర్ అని నిర్ధారించారు. నిజానికి ఇది అందరినీ చాలా ఆశ్చర్యానికి గురి చేస్తుంది. సెల్ఫీ తీసుకోవడం ద్వారా వ్యాధిని గుర్తించడం అంటే నమ్మాలా అనే సందేహం మీలో కలుగవచ్చు. కానీ ఇది నమ్మాల్సిందే. అమెరికాకు చెందిన 33ఏళ్ల మహిళ న్యూయార్క్ పర్యటనకు వెళ్లింది. అక్కడే ఉన్న తన బంధువులతో కలిసి న్యూయార్క్ అందాలను చూడాలని బయలుదేరారు. ఈ క్రమంలో ఒక అందమైన ప్లేస్ అదే సిక్స్త్ అవెన్యూలోని పూల్, ఫౌంటెన్‌ల వద్ద ఆమే సెల్ఫీ తీసుకుంటుండగా ఆ ఫొటోలో ఆమె కనురెప్ప వాలిపోయినట్టు ఉంది. దీంతో ఆమె షాక్ కి గురైంది. ఆమె ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత న్యూరాలజిస్ట్‌ను సంప్రదించింది. ఆమె కు వెంటనే ఎమ్ఆర్ఐ చికిత్స చేయించారు. ఆ చికిత్స అనంతరం రిపోర్ట్స్ వచ్చాయి. అందులో ఆ మహిళ కు బ్రెయిన్ ట్యూమర్ అని తెలిసింది. ఇది మెదడులో ఒక కణితిగా ఏర్పడిరదని వైద్యులు తెలిపారు. ప్రజెంట్ ఎలాంటి అపాయం లేదనీ చెప్పారు. కానీ ఈ కణితి వేగంగా పెరుగుతుందనీ, తక్షణమే చికిత్స చేసుకోవాలని ఆమెకు సూచించారు.

# తమలపాకే కదా అని పారేస్తున్నారా?



తమలపాకును ఈ రోజుల్లో చాలా మంది వాడుతున్నారు. పూజలు చేస్తున్న చాలా మంది తాంబూలం ఇస్తే కచ్చితంగా తమలపాకు ఉంటుంది. కానీ ఈ తమలపాకును పారేసే వారే ఎక్కువ. మరో ముఖ్య విషయం ఏంటంటే.. భోజనం చేసిన తర్వాత పాన్ తినడానికి ఇష్టపడే వారు ఎందరో ఉన్నారు. ఆహారం జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది. తమలపాకు నీల్లు చాలా మంచివి అని చెబుతున్నారు నిపుణులు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందట. తమలపాకు నీరు జలుబు, దగ్గుకు మేలు చేస్తుంది. మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి.. ఇంతకీ అవేంటంటే.. 3-4 తమలపాకును నీటిలో కడిగి మూడు గ్లాసుల నీటిలో మరిగించాలి. నీరంతా మరిగి ఒక గ్లాస్ నీరు అయినప్పుడు చల్లార్చి రోజుకు రెండు మూడు సార్లు తాగాలి. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి అంటున్నారు నిపుణులు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో తోడ్పడుతాయి. అందుకే ఈ వ్యాధి ఉన్నవారు ఈ నీటిని తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఈ రోజుల్లో మలబద్ధకం సమస్యతో బాధ పడే వారు ఎక్కువగా ఉన్నారు. ఈ సమస్య ఉన్నవారికి కూడా తమలపాకు వాటర్ మంచి ప్రయోజనాలను అందిస్తుంది. యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు పుష్కలంగా ఉన్న తమలపాకు నీరు దగ్గు, పిత్త దోషాలను నయం చేయడంలో మంచి ఔషధం. గొంతు వాపును, ఛాతీలో పేర్కొని పోయిన కఫాన్ని తొలగిస్తుంది. వాంతులు, విరేచనాలు, వికారం వంటి సమస్యలు ఉంటే కూడా తమలపాకు నీరు చాలా ఉపయోగపడుతాయి. తమలపాకు నీరు జీర్ణ శక్తిని సమతుల్యంగా ఉంచడంలో తోడ్పడుతుంది. ఈ నీటి వల్ల జీర్ణ శక్తి ఆరోగ్యంగా ఉంటుంది. తమలపాకు వాటర్ తో చెడు వాసన కూడా దూరం అవుతుంది. దీనితోపాటు దంతాలను కూడా శుభ్రపరుస్తుంది. మరి తెలుసుకున్నారు కదా తమలపాకు నీటి వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో.. ఇంకెందుకు ఆలస్యం ఈ సారి ఓసారి ట్రై చేయండి. కానీ జాగ్రత్త సుమ. కొత్తగా ఏది ట్రై చేసినా కాస్త క్షుణ్ణంగా పరిశీలించాల్సిందే.

# నేల మీద పడుకుంటే ఇన్ని లాభాలా..!



గతంలో ఎక్కువమంది నేల మీద చాపలు బంతలు పరుచుకొని నిద్రించేవారు.. కానీ ఈ మధ్యకాలంలో మెత్తటి బెడ్లపైన పడుకుంటే హాయిగా నిద్ర పడుతుందని చాలామంది వీటి మీద నిద్రిస్తూ ఉన్నారు. అయితే ఇందుకోసం కొన్ని వేలకు వేలు ఖర్చుపెట్టి మరి బెడ్స్ ని కొనుగోలు చేస్తూ ఉన్నారు. కానీ బెడ్ పైన కంటే నేలపైన పడుకుంటేనే చాలా మేలు జరుగుతుందని పలువురు వైద్యులు సైతం తెలియజేస్తున్నారు. సాధారణంగా భుజం నొప్పి లేదా కండరాలను నొప్పితో ఇబ్బంది పడేవారు నేలపైన పడుకోవాలని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. నిద్ర సమస్యలు ఉన్నవారు కూడా స్లీపింగ్ స్టైల్స్ ని కూడా మార్చుకోవాల్సి ఉంటుందట. వెన్ను నొప్పితో ఇబ్బంది పడేవారు నేల మీద పడుకోవడం మంచిదని తెలియజేస్తున్నారు.. అయితే మెత్తటి పరుపు పైన పడుకోవడం వల్ల చాలా ఇబ్బందులు తలెత్తుతాయని తెలుపుతున్నారు. నేల మీద పడుకుంటే వెన్ను నొప్పికి సైతం పెట్టవచ్చుని.. అంతేకాకుండా హిప్లెక్సర్లు సైతం ఉపశమనం లభిస్తుందని దీనివల్ల నడుము నొప్పి కూడా తగ్గిపోతుందని తెలిపారు. సాధారణంగా ఉదయం లేవగానే చాలామంది కాసేపు కూర్చోకుండా లేస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆఫీసులో చాలా గంటల తరబడి కూర్చునేవారు.. మెడ నడుము నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటారు.. ఇలాంటివారు నేల మీద పడుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది. నేలపైన నిటారుగా పడుకుంటే నడుము నొప్పి మెడ నొప్పి వంటివి తగ్గిపోతాయట. పనిలో ఒత్తిడి జీవన విధానంలో మార్పుల వల్ల నిద్రలేని సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటే నేల మీద పడుకోవడం వల్ల అలాంటి ఒత్తిడి తగ్గి మంచి సుఖ నిద్ర పడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే రక్తపోటు సమస్యతో ఇబ్బంది పడే వారికి కూడా ఇది చాలా ఫలితాన్ని అందిస్తుందట.

# వీటిని తింటే మెదడు దెబ్బతినడం ఖాయం?



మన బాడీలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో మెదడు మొదటి ప్లేసులో ఉంటుంది. దానిని ఆరోగ్యంగా ఉంచడానికి ఖచ్చితంగా సరైన పోషకాహారం అవసరం. నిజానికి మెదడు మన తలభాగంలో కపాలంతో రక్షించబడి ఉంటుంది. మన జ్ఞానేంద్రియాలన్నింటికి మెదడు ఎంతో ముఖ్యమైన కేంద్రం. అన్ని అవయవాల్లో మెదడు చాలా స్పెషల్. ఎందుకంటే మెదడుకు తనంతట తానే సొంతంగా మరమ్మతులు చేసుకునే గుణం ఉటుంది. ఇంకా మనం ఏం చేయాలన్నా.. తినాలన్నా కూడా మెదడు ఆజ్ఞతోనే జరుగుతుంది. మన మెదడు బలంగా ఉంటేనే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అందుకే మిగిలిన శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ, మెదడును పట్టించుకోకపోతే అంతా వ్యర్థమే.. ఏమి ఉపయోగం ఉండదు. అయితే, మన మెదడుకు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని ఆహారాలు సహాయపడతాయి. వీటి వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కానీ.. కొన్ని ఆహారాలు మాత్రం మెదడుకు ఖచ్చితంగా తీవ్ర హాని కలిగిస్తాయి. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. కొందరు టీ,కాఫీని కూడా ఎక్కువగా తీసుకుంటారు. ఎందుకంటే ఈ రెండిరటిలోనూ పెద్ద మొత్తంలో కెఫిన్ ఉంటుంది. ఇది నేరుగా నాడీ కణాలను ప్రభావితం చేస్తుంది. నిద్రను దూరం చేయడానికి సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలంలో మెదడుకు మంచిది కాదు. ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం, అధిక రక్తపోటు, గుండెపోటు బాధితులుగా మారతారు. అంతేకాకుండా, ఆయిల్ ఫుడ్ కూడా మన మెదడుకు హాని చేస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, వేయించిన ఆహారాలు, డాల్డా వంటి అధిక మొత్తంలో నూనె, కొవ్వు ఉన్న ఆహారాలు మెదడు ఆరోగ్యానికి హానికరం. ఇంకా అలాగే పంచదార లేదా తీపి పదార్థాలు అధికంగా తీసుకోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉందని మనం తరచుగా చెబుతుంటాం. కానీ మితిమీరిన తీపి పదార్థాలు తినడం మెదడుకు మంచిది కాదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇది ఇన్సులిన్ నిరోధకతను కలిగించడమే కాకుండా మెదడుకు గణనీయమైన నష్టాన్ని కూడా కలిగిస్తుంది. చాలా మంది వేగంగా తింటారు. అయితే వేగంగా తినడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాదని, మెదడుకు సరైన మొత్తంలో న్యూరోట్రాన్స్‌మిటర్లు అందవని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పైగా ఇది పొగాకును ఎక్కువగా తీసుకున్న దానికంటే హానికరం.. అతివేగంగా తినడం, ధూమపానం రెండూ కూడా మన జ్ఞాపకశక్తిని కోల్పోయేలా చేస్తాయి.

# బాలీవుడ్‌లోకి ఆది సాయికుమార్ 'శంబాల'..




**హైదరాబాద్** నిటాలీవుడ్ యువ నటుడు ఆది సాయికుమార్ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఆయన కథానాయకుడిగా నటించిన భారీ బడ్జెట్ సామాజిక□ఫాంటసీ థ్రిల్లర్ చిత్రం 'శంబాల' హిందీ ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఇప్పటికే ఈ సినిమా తెలుగులో విడుదలై ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందడంతో పాటు భారీ వసూళ్లను సాధించింది. ఇప్పుడు అదే విజయాన్ని ఉత్తరాది ప్రేక్షకుల మధ్య కూడా సాధించాలనే లక్ష్యంతో హిందీ వెర్షన్‌ను విడుదల చేయడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు.నితెలుగు నటులు వరుసగా పాన్ ఇండియా చిత్రాలతో బాలీవుడ్‌ను ఆకట్టుకుంటున్న తరుణంలో ఆది సాయికుమార్ కూడా తన ప్రతిభను దేశవ్యాప్తంగా చూపించేందుకు ముందుకు వచ్చారు. ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. కథ, కథనం, విజువల్స్ పరంగా భిన్నంగా ఉండటంతో ఈ సినిమా మొదటి నుంచే ఆసక్తిని రేకెత్తించింది.నిఈ సినిమా కథ 1980ల కాలంలో జరుగుతుంది. శంబాల అనే గ్రామంలో ఒక ఉల్క పడటంతో ఆ ప్రాంతంలో వరుసగా వింత సంఘటనలు చోటుచేసుకుంటాయి. ఆ ఉల్కను గ్రామస్థులు అపశకునంగా భావిస్తూ భూతంగా నమ్ముతారు. ఈ నేపథ్యంలో సైన్స్‌ను మాత్రమే నమ్మే శాస్త్రవేత్త విక్రమ్‌గా ఆది సాయికుమార్ ఆ గ్రామానికి వస్తాడు. గ్రామస్థుల మూఢ నమ్మకాలను ప్రశ్నిస్తూ నిజాన్ని వెలికి తీసేందుకు ప్రయత్నిస్తాడు.నిఉల్క పడిన తర్వాత రాములు అనే వ్యక్తి ప్రవర్తన పూర్తిగా మారిపోతుంది. సాధారణ ఘటనలు కూడా భయానకంగా మారుతుంటాయి. గ్రామంలో జరుగుతున్న ఈ అద్భుతమైన, భయానక సంఘటనల వెనుక అసలు కారణం ఏమిటి? సైన్స్‌పై నమ్మకం ఉన్న విక్రమ్ చివరికి ఏ నిర్ణయం తీసుకుంటాడు? గ్రామంలో నిజంగా శక్తులు ఉన్నాయా లేదా అన్నదే ఈ కథ సారాంశం.నిహిందీ ట్రైలర్ విడుదలతో 'శంబాల'పై దేశవ్యాప్తంగా మరింత ఆసక్తి పెరిగింది. ఆది సాయికుమార్‌కు ఇది బాలీవుడ్‌లో కీలకమైన అడుగుగా మారనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కానిస్టేబుల్ కనకం 2కి భారీ అంచనాలు..




**నగరం** వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో రూపొందిన క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ కానిస్టేబుల్ కనకం మొదటి భాగం మంచి స్పందన పొందిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దానికి కొనసాగింపుగా కానిస్టేబుల్ కనకం రెండో సీజన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సీజన్‌ను ఈటీవీ విన్ వేదికపై 08-01-2026 నుంచి ప్రసారం చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.నిఈ సిరీస్‌లో రాజీవ్ కనకాల పోషిస్తున్న పాత్రకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. మొదటి భాగంలో తన పాత్రలో పూర్తిగా లీనమై కనిపించిన ఆయన, రెండో భాగంలో మరింత భావోద్వేగ లోతుతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా నటించారని సమాచారం. కథా ప్రవాహంలో ఆయన పాత్ర కీలక మలుపులు తిప్పుతూ సాగే విధానం సీజన్ రెండుకు ప్రధాన బలంగా నిలవనుందన్న చర్చ సాగుతోంది.నిఇక ఈ సీజన్‌లో శ్రీనివాస్ అవసరాల పాత్ర కూడా అత్యంత ప్రాధాన్యతతో రూపుదిద్దుకున్నట్లు తెలుస్తోంది. బలమైన నిర్మాణంతో పాటు ఉత్కంఠభరిత అంశాలు ఆయన పాత్ర చుట్టూ తిరగనున్నాయని సమాచారం. రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల నటన ఈ సీజన్‌కు ప్రధాన ఆకర్షణగా నిలవనుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ని1990ల కాలంలో శ్రీకాకుళం జిల్లా రేపల్లె ప్రాంతంలో జరిగే కథ నేపథ్యంగా రెండో సీజన్ సాగనుంది. అడవి గుట్ట ప్రాంతంలో మహిళలు అదృశ్యం కావడం, కనకం స్నేహితురాలు చంద్రిక మాయమవడం వంటి సంఘటనలు కథను మరింత ఉత్కంఠభరితంగా మారుస్తాయి. ఈ రహస్యాన్ని కనకం ఎలా ఛేదించింది అనే అంశమే సీజన్ రెండులో ప్రధానంగా ఉండనుంది.నిఈ ప్రాజెక్టులో రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల, మేఘ లేఖ, రమణ భార్గవ్, ప్రేమ్ సాగర్, జ్వాల కోటి, రాకేందు మౌళి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. బలమైన కథనం, శక్తివంతమైన నటనలతో కానిస్టేబుల్ కనకం 2 ప్రేక్షకులను చివరి వరకు ఆకట్టుకుంటుందన్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి.

# వరుణుడి ఆటంకం తొలి రోజు ముగిసిన ఆట



**సిడ్నీ** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య సిడ్నీ వేదికగా ఐదో టెస్టు మ్యాచ్ ప్రారంభమైంది. తొలి రోజు టాస్ గెలిచిన ఇంగ్లండ్ బ్యాటింగ్ ఎంచుకుని ఆస్ట్రేలియాను బౌలింగ్‌కు ఆహ్వానించింది. ప్రారంభంలోనే జాక్ క్రాలీ 16, బెన్ డకెట్ 27, జాకబ్ బెతెల్ 10 పరుగులకే అవుట్ కావడంతో ఇంగ్లండ్ 57 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది.నిఈ దశలో జో రూట్ అజేయంగా 72 పరుగులు, హ్యారీ బ్రూక్ అజేయంగా 78 పరుగులతో నిలకడగా ఆడి జట్టును ఆదుకున్నారు. వారి భాగస్వామ్యంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ స్థిరపడింది. అయితే 45 ఓవర్ల తర్వాత వర్షం కురవడంతో ఆటకు అంతరాయం ఏర్పడింది. చాలా సేపు వేచి చూసినప్పటికీ వర్షం తగ్గకపోవడంతో అంపైర్లు తొలి రోజు ఆట ముగిసినట్లు ప్రకటించారు. ఆట నిలిచే సమయానికి ఇంగ్లండ్ 3 వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేసింది.నిఇదిలా ఉండగా ఐదు టెస్టుల ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు మ్యాచ్‌లు గెలిచిన ఆస్ట్రేలియా సిరీస్‌ను కైవసం చేసుకుంది. నాలుగో టెస్టులో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో గెలిచి పరువు నిలబెట్టుకుంది. ఇప్పుడు ఐదో టెస్టులోనైనా గెలిచి సిరీస్‌ను ఆత్మవిశ్వాసంతో ముగించాలని ఇంగ్లండ్ ఆశిస్తోంది.

# ఇంకా భారత్‌కు అందని ఆసియా కప్..



**హైదరాబాద్** ఆసియా కప్ 2025 ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించి భారత్ ఘన విజయం సాధించినప్పటికీ, ఆ విజయానికి గుర్తుగా ఇవ్వాల్సిన ట్రోఫీ మాత్రం ఇప్పటికీ భారత జట్టుకు అందలేదు. సెప్టెంబర్ 28న జరిగిన ఫైనల్‌కు దాదాపు నాలుగు నెలలు గడిచినా ట్రోఫీ భారత్ చేతికి రాకపోవడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.నిఈ విషయంపై తాజాగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ స్పందించారు. ట్రోఫీ సురక్షితంగానే ఉందని మాత్రమే ఆయన చెప్పడం, భారత్‌కు ఇప్పటివరకు ట్రోఫీ అప్పగించలేదన్న విషయాన్ని పరోక్షంగా నిర్ధారించినట్లుగా భావిస్తున్నారు. సాధారణంగా టోర్నమెంట్ ముగిసిన వెంటనే విజేత జట్టుకు ట్రోఫీ అందజేయాల్సి ఉండగా, ఈ విషయంలో మాత్రం భిన్న పరిస్థితులు నెలకొన్నాయి.నిఅంతర్జాతీయ నివేదికల ప్రకారం, ఆసియా కప్ ట్రోఫీ దుబాయ్‌లోని ఏసీసీ కార్యాలయంలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉంచినట్లు సమాచారం. ఈ వివాదం పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ట్రోఫీ అక్కడే భద్రతా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటుందని తెలుస్తోంది.నిఇక మరోవైపు నఖ్వీ స్వయంగా తన చేతుల మీదుగానే భారత జట్టుకు ట్రోఫీ ఇవ్వాలనే అభిప్రాయంలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంలో భారత క్రికెట్ వర్గాలు భిన్నంగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈ వివాదం ఇంకా సద్దుమణగకపోవడంతో, ఆసియా కప్ గెలిచినప్పటికీ భారత్‌కు ట్రోఫీ ఎప్పుడు అందుతుందన్న ప్రశ్న అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com